
హుస్సేన్‌సాగర్‌లో ఎల్లారెడ్డిగూడ విఘ్నేశ్వరుడి నిమజ్జనం


బంజారాహిల్స్‌లో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


రహ్మత్‌నగర్ చౌరస్తాలో మల్లయ్యగారి శివరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదిక వద్ద మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


నందినగర్‌లో సందడి చేస్తున్న చిన్నారులు

నిమజ్జనం.. నీరాజనం

గణనాథుడికి ఘనంగా వీడ్కోలు..

కమనీయంగా శోభాయాత్ర.. భక్తులతో కిక్కిరిసిన నగర వీధులు


బంజారాహిల్స్‌లోని ఎన్‌బీటీనగర్‌లో నిమజ్జనానికి సిద్ధమైన ఏకదంత యూత్ అసోసియేషన్ గణనాథుడు

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ జోన్ బృందం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉత్సాహం ఉరకలెత్తింది. భక్తిభావం ఉప్పొంగింది. 'గణపతి బప్ప మోరియా', 'గణేష్ మహరాజ్‌కి జై' నినాదాలు మార్మోగాయి. శనివారం గణేషుడి విగ్రహాల శోభయాత్రను పురస్కరించుకుని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట, బేగంపేట, బోరబండ రోడ్లన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఖైరతాబాద్ మహాగణపతిని వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పలు మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజల అనంతరం నిర్వాహకులు ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తుల జయజయ ధ్వానాల నడుమ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వారు అమీర్‌పేట, పంజాగుట్ట, ఫిలింనగర్ చౌరస్తాలో స్వాగత వేదికలు ఏర్పాటు చేసి గణనాథులకు స్వాగతం పలికారు. భారీ ఊరేగింపుతో వెళ్లిన మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో గణనాథులను హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.


ఎర్రగడ్డ జాతీయ రహదారిపై నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథుడు



ఖైరతాబాద్ గణేష్ ఊరేగింపులో నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, ఏసీపీ సంజయ్ కుమార్


వినాయక నిమజ్జనాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులకు అల్పాహారం అందజేస్తున్న ఎర్రగడ్డ వాసవిసేవా సమితి ప్రతినిధులు చంద్రశేఖర్ గుప్తా, రమేష్ గుప్తా, సాయికుమార్, సంతోష్


గంగాధర భక్త సమాజ్ ఆధ్వర్యంలో శోభాయాత్రలో సంప్రదాయ తలపాగాతో వనం శ్రీనివాస్‌యాదవ్, కుమార్ చౌదరియాదవ్, ఎంఐఎం నాయకుడు జాఫర్



అమీర్‌పేట చౌరస్తాలో భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికపై బీజేపీ నాయకులు బంగారు ప్రశాంత్, శాంతికుమార్, సమైక్యాంధ్ర సమితి పార్టీ అధ్యక్షుడు కుమార్ చౌదరియాదవ్


బంజారాహిల్స్ రోడ్డు నంబరు 14 వెంకటేశ్వరనగర్‌కాలనీ వినాయక శోభాయాత్ర

వినాయక లడ్డూకు భలే గిరాకీ

జోన్ బృందం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పదకొండు రోజులు పూజలందుకున్న వినాయకుడి లడ్డూకు భలే డిమాండ్ పెరిగింది. వేలం పాటలో లడ్డూను సొంతం చేసుకునేందుకు నగర వాసులు ఉత్సాహం చూపించారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో లక్షలు పెట్టి లడ్డూలను కొనుగోలు చేశారు.


మధురానగర్‌లోని నవయువ నాగ గణపతి ఉత్సవ కమిటీ లడ్డూను రూ.2.18లక్షలకు దక్కించుకున్న ప్రియారెడ్డి


ఫిలింనగర్ ఈదమ్మతల్లి, మాందాతల్లి దేవాలయంలో జరిగిన వేలంలో రూ.4.20లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్న ఓర్సు శ్రీను


ఫైర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద రూ.1.75లక్షలకు ఐదో సారి లడ్డూను దక్కించుకున్న మాగంటి కాలనీకి చెందిన జ్యోతి స్వరూప్


రహ్మత్‌నగర్ జైకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూని వేలంలో రూ.1.65లక్షలకు సొంతం చేసుక్ను వెంగళరావు నగర్‌కు చెందిన కానబోయిన రాజగోపాల్‌యాదవ్, మమత


లక్ష్మీనర్సింహనగర్ కమ్యూనిటీ హాల్‌లో రూ.1.51లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్న అడ్డాల తరుణ్‌కుమార్


వెంగళరావునగర్‌లో లడ్డూను రూ.1.36 లక్షలకు దక్కించుకున్న పారిశ్రామికవేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి


బోరబండ రాజ్‌నగర్ బస్తీలో లడ్డూను రూ.55వేలకు దక్కించుకున్న ఎన్‌ఆర్‌ఆర్ పురం కాలనీకి చెందిన సయ్యద్ హమాన్ రసూల్. గణేశ్ లడ్డూను దక్కించుకోవడం ఇది రెండోసారి అని ఆయన తెలిపారు.


సనత్‌నగర్‌లోని శ్రీవీర హనుమాన్ ఆలయంలో లడ్డూను దక్కించుకున్న వారితో బీఆర్‌ఎస్ నేత కొలను బాల్‌రెడ్డి


కొత్తపేటలోని శృంగేరీ కాలనీలో శ్రీఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాటరీలో 333 కేజీల లడ్డూను సొంతం చేసుకున్న బల్కంపేటకు చెందిన సదా గౌడ్. దీంతో వారి ఆనందానికి అవధుల్లేవు. లడ్డూను ఇంటికి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అవినీతి పార్టీలకు బుద్ధి చెప్పండి: కేఏ పాల్


మాట్లాడుతున్న ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా.కేఏ పాల్

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అవినీతి పార్టీలకు బుద్ధి చెప్పి, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజాశాంతి పార్టీకి ఓటు వేయాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డా.కేఏ పాల్ కోరారు. మహమ్మద్ ఫంక్షన్ హాల్‌లో శనివారం బహుజనుల సభ నిర్వహించారు. ఉచిత విద్య, వైద్యం కోసం అందరూ ప్రజాశాంతి పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. ప్రజాశాంతి పార్టీ కో ఆర్డినేటర్లు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఇంటి వద్ద హంగామా

- **సుమోటోగా కేసు నమోదు చేసిన బోరబండ పోలీసులు**

బోరబండ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఇంటి ముందు హంగామా చేసిన వారిపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ స్వరాజ్‌నగర్ బస్తీలో హైదరాబాద్ యూత్ కరేజ్ (హెచ్‌వైసీ) కార్యాలయ ప్రారంభోత్సవానికి శుక్రవారం సల్మాన్‌ఖాన్ వచ్చారు. అనుమతి లేకుండా కార్యాలయాన్ని ప్రారంభిస్తుండడంతో విషయం తెలుసుకున్న బోరబండ పోలీసులు అదుపులోకి తీసుకుని జూబ్లీహిల్స్ పీఎస్‌కు తరలించిన విషయం తెలిసిందే. దీంతో శుక్రవారం సాయంత్రం సల్మాన్‌ఖాన్, అతని అనుచరులు దాదాపు 40 మంది సైట్-1 కాలనీలోని కార్పొరేటర్ ఫసియుద్దీన్ నివాసం వద్ద నినాదాలు చేస్తూ హంగామా సృష్టించారు. దీంతో బోరబండ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.


నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

మాదాపూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు. మోహన మురళీ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ తిరునగరి లలిత శిష్య బృందం వారి కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. గణేశా స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడగమనా అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజితలు ప్రదర్శించి మెప్పించారు. ఉమా శంకర్, ప్రీతి ఆనందరావు ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు.

నేడు ఆలయాలు మూసివేత

బేగంపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా సనత్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయం, ఆలయ ప్రాంగణంలోని ఏడు ఆలయాలను ఆదివారం మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్టు ఈవో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం ఏడు గంటల నుంచి దర్శనాలు, అభిషేకాల వంటి పూజా కార్యక్రమాలు పునఃప్రారంభమవుతాయని తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించగలరని ఆయన కోరారు.

వినాయక నిమజ్జనంలో వైద్య శిబిరాలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని వైద్యారోగ్యశాఖతో పాటు పలు ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులు హుస్సేన్‌సాగర్ వద్ద 44 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అదే విధంగా, సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్, బీపీ పరీక్షలు చేశారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వైద్యం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు తెపాఆరు. భక్తులకు ఉచితంగా తాగునీటి బాటిల్స్ అందించారు.


అపోలో ఆస్పత్రి కాంప్లెక్స్‌లో అన్నదాన కార్యక్రమం

అపోలో గణనాథుడి నిమజ్జనం

జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రి ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని శనివారం నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా అపోలో ఆస్పత్రి కాంప్లెక్స్‌లో ప్రత్యేకంగా అన్నదానం చేసినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం

- **బీజేపీ నాయకుడు అశోక్‌యాదవ్**

బేగంపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని బీజేపీ సీనియర్ నాయకుడు అశోక్‌యాదవ్ అన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం బేగంపేటలో ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ స్లాబ్‌లు తగ్గించడం వలన నిత్యావసర సరుకుల ధరలు తగ్గుతాయని, ఆర్థిక సంస్కరణలకు వెసులుబాటు కల్పించినట్టవుతుందని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మధ్య తరగతి కుటుంబాల కోసం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చరిత్రాత్మకం అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజ్జిలాల్, విజయ్‌కుమార్, మహేశ్‌కుమార్, బాబూరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు అశోక్‌యాదవ్, విజ్జిలాల్ తదితరులు


రహ్మత్‌నగర్‌లో రూ.9 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నాలా ఫెన్సింగ్ పనులను శనివారం పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేదీప్యరావు - పంజాగుట్ట, (ఆంధ్రజ్యోతి)


టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆయన నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలబొకే అందజేస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి

- బంజారాహిల్స్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి)

ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం చూడాలని..

ఖైరతాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణపతి నిమజ్జన శోభయాత్రతో పాటు ఎన్టీఆర్ మార్గంలో నిమజ్జనాన్ని చూసేందుకు వందలాది మంది భక్తులు, ఉత్సవ సమితి సభ్యులు తరలివచ్చారు. పోలీసులు నిమజ్జన ప్రాంగణం సమీపానికి కూడా ఎవ్వరిని అనుమతించలేదు. దీంతో చాలా మంది భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు. దూరం నుంచైనా నిమజ్జనాన్ని చూడాలనే తాపత్రయంతో ముందుకు వచ్చేందుకు ప్రయత్నించడంతో పోలీసులకు, సందర్శకులకు మధ్య వాగ్వివాదాలు, తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఒక దశలో పోలీసులు సహనం. కోల్పోయి లాఠీలకు పని చెప్పారు. చివరకు గణపతిని నిమజ్జనం చేస్తున్న సమయంలో భక్తులు జయజయ ధ్వానాలు చేస్తూ భక్తి సాగరంలో మునిగిపోయారు.



జనసంద్రమైన ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర

జోరుగా గణేశుడి లడ్డూ వేలం



బన్సీలాల్‌పేట డివిజన్ న్యూబోయిగూడలోని ఐడీహెచ్ కాలనీలో ఛాంపియన్స్ క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి వద్ద నిర్వహించిన వేలంలో కాలనీ యువకుడు ఎస్.సాయి స్వరూప్ ఒక లక్ష ముప్పై వేలకు లడ్డూ కైవసం చేసుకున్నాడు. నిర్వాహకుడు ఎల్.ఎస్. రాజేందర్‌కు లడ్డూ అందజేశారు. సీసీసీ సభ్యులు సాయి తరుణ్, నవీన్, శివ, మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- పద్మారావునగర్, ఆంధ్రజ్యోతి



చిలకలగూడ మున్సిపల్ మైదానంలో అకీషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లంబోదరుడి లడ్డూను వేలంపాటలో లాలాపేట వాసి రాజు జైన్ ఒక లక్షా 26 వేలకు కైవసం చేసుకున్నాడు.

- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి

అడ్డగుట్టలోని షైనింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ రోజు వినాయక నిమజ్జనం సందర్భంగా తుకారాంగేట్‌కు చెందిన రాంపల్లి శ్రీకాంత్ రూ.1,12,016 లక్షల వేలంతో లడ్డూ దక్కించుకున్నారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



కనుల పండుగగా రథయాత్ర

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్ర వైభవంగా సాగింది. శనివారం సాయంత్రం ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్ర రెజిమెంటల్‌బజార్ వీధుల గుండా ట్యాంక్‌బండ్ వరకు సాగింది. బస్తీవాసులు రథం వచ్చే వీధులలో ముగ్గులు వేసి హారతులతో స్వాగతం పలికి టెంకాయలు కొట్టారు. భక్తులు భక్తిభావంతో రథం లాగుతూ గణనాథుడిని స్మరిస్తుండటంతో వీధుల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. రథం ముందు కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ యాత్రలో ఆలయ ఈఓ రామకృష్ణ, ఛైర్మన్ ప్రభాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



చికిత్స చేయించుకుంటున్న భక్తులు

భక్తుల కోసం ప్రాథమిక చికిత్స కేంద్రాలు

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు అనారోగ్య సమస్యలు తలెత్తితే తక్షణ వైద్య సేవలు అందించడానికి హుస్సేన్‌సాగర్(ట్యాంక్‌బండ్)పై అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మార్కెటింగ్ హెడ్ చంద్రశేఖర్ తెలిపారు. రెండు అంబులెన్స్‌లు, వైద్యులు, సిబ్బంది మొత్తం 35 మంది ఏర్పాటుచేశామని తెలిపారు. ఆర్‌బీఎస్, బీపీ చెకప్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. కంట్రోల్ రూమ్, స్టార్టింగ్, ఎండింగ్ పాయింట్‌ల వద్ద ఈ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.



జర్నలిస్టులకు సన్మానం చేసిన వాసవీ క్లబ్ ప్రతినిధులు

సమాజంలో జర్నలిస్టుల పాత్ర గొప్పది

అడ్డగుట్ట / మారేడుపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని వాసవీ క్లబ్(కేసిజీఎఫ్- సికింద్రాబాద్) అధ్యక్షుడు ఎం.అమర్‌నాథ్ తెలిపారు. జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా శనివారం కార్ఖాన వాసవీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో సికింద్రాబాద్‌లో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సంస్థ తరపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు ఉండడం వల్లనే పరిజ్ఞానం ప్రపంచ స్థాయికి ఎదిగిందన్నారు. వాసవీ క్లబ్ తరపున ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆర్.అంజయ్య, కోశాధికారి రాములు, రాజేశ్వర్, ప్రకాశ్‌లతో పాటు పలువురు ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.



ప్రమాదంలో నుజ్జయిన కార్లు

కారును ఢీకొన్న మరో కారు

● **ఐదుగురికి తీవ్ర గాయాలు**

బోయినపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని డైరీఫార్మ్ రహదారిలో శనివారం తెల్లవారుజామున ఒంటిగంటకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డైరీఫార్మ్ వద్ద అత్యంత వేగంగా ఎదురు ఎదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. కార్లలో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలైనట్లు సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కారులో మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఆలయాలు మూసివేత

బేగంపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా సనత్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయం ఆదివారం మధ్యాహ్నం నుంచి మూసి వేయడం జరుగుతుందని ఆలయ ఈవో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం ఏడు గంటల నుంచి దర్శనాలు, అభిషేకాల వంటి పూజా కార్యక్రమాలు పునఃప్రారంభమవుతాయని, భక్తులు ఈ విషయాన్ని గమనించగలరని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.



మైలార్‌గడ్డలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాగత స్టేజీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



మైలార్‌గడ్డలో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ తదితరులు



చిలకలగూడ: గణనాథుడి ఊరేగింపులో పాల్గొన్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత



నిమజ్జనానికి తరలిన రాణాప్రతాప్ యువసేన గణపతి

గంగమ్మ ఒడికి.. గణనాథుడు



రాణా ప్రతాప్ యువసేన గణపతి నిమజ్జనంలో పాల్గొన్న జంపన ప్రతాప్‌తో స్థానికులు



నిమజ్జన కార్యక్రమంలో మైనంపల్లి హనుమంతరావు



కోలాటం ఆడుతున్న కరీంనగర్ కళాకారుల బృందం

బౌద్ధనగర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ మైలార్‌గడ్డలో బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాగత స్టేజీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని నిమజ్జనానికి వెళుతున్న గణనాథులకు ఆయన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్, దత్తు, అజయ్, రాజేష్‌నాయర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● మైలార్‌గడ్డలో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరాటేరాజు, నైవేద్యం సాయికుమార్, గడ్డం అశోక్, రాఘవేంద్ర, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

● సీతాఫల్‌మండి శివాజీ విగ్రహం వద్ద మిత్రసేన మేకల హర్షకిరణ్, రత్నాకర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుల స్వాగత స్టేజీ వద్ద కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, నాయకులు కనకట్లహరి, కన్నాభిరామ్, రాజు తదితరులు పాల్గొన్నారు. వినాయక విగ్రహాలకు స్వాగతం పలుకుతూ వారాసిగూడ, నామాలగుండు, సీతాఫల్ మండి, మైలార్‌గడ్డ, చిలకలగూడ తదితర ప్రాంతాల్లో స్వాగత స్టేజీలను ఏర్పాటుచేశారు. చిలకలగూడ డివిజన్ ఏసీపీ శశాంక్‌రెడ్డి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు అనుదీప్, మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో భారీబందోబస్తు, బలగాలను ఏర్పాటుచేశారు. ముఖ్యకూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పలు కూడళ్లలో అన్నదాన, ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి గణపతి ఆలయ ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సహకారంతో ఏర్పాటు చేసిన మండపంలో పూజలందుకున్న గణనాథుడు శామీర్‌పేట్ చెరువులో నిమజ్జనానికి తరలివెళ్లాడు. ఈ క్రమంలో నిమజ్జనం ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. ఈ శోభాయాత్రను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

నిమజ్జనం కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, సామల రాఘవరెడ్డి, ఎయిర్ లైన్స్ మోహన్ కుమార్, దుర్గయ్య, ప్రేమ్ ముదిరాజ్, గణేష్ టెంపుల్ కమిటీ సభ్యులు ముకేశ్, క్రాంతి, మైనార్టీ నాయకుడు షకీబ్, సీరాజ్, సులేమాన్, వాయునగర్ సంచార పూరి కృష్ణారెడ్డి, జయనగర్ నూతన్ కాలనీల ప్రతినిధులు వివిధ బస్తీ సంక్షేమ సంఘ ప్రతినిధులు మహిళలు, యువత పాల్గొన్నారు.



తిరుమలగిరి ఎస్పీ కాలనీలోని త్రిషూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలివెళుతున్న వినాయకుడు



రాంగోపాల్‌పేట్: ఓల్డ్ బోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలి వెళుతున్న గణనాథుడు



రాంగోపాల్‌పేట్: మాజీ కార్పొరేటర్ కోశికే కిరణ్మయి కిషోర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాల పంపిణీ



రాంగోపాల్‌పేట్: శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదాల పంపిణీ



రాంగోపాల్‌పేట్: బీహార్ సమాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదాల పంపిణీ



రాంగోపాల్‌పేట్: భక్తులతో కలిసి నిమజ్జనానికి తరలి వెళుతున్న టకారబస్తీకి చెందిన గణనాథుడు



బోయినపల్లి సీతారాంపురం శివ పంచాయత హనుమాన్ ఆలయంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని శనివారం అన్నదానం కార్యక్రమంలో కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తదితరులు



గణనాథుని నిమజ్జనానికి తీసుకువెళుతున్న పారిశ్రామికవేత్త ధీరజ్

- తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి



తార్నాక: లాలాపేట్‌లోని చంద్రబాబునగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని శనివారం అసోసియేషన్ సభ్యులు ట్యాంక్ బండ్‌కు తరలిస్తున్న దృశ్యం

అసైన్డ్ భూములపై న్యాయ విచారణ జరిపించాలి

తార్నాక, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో అన్యాక్రాంతమైన 20 లక్షల ఎకరాల పేద దళితుల అసైన్డ్ భూములపై ప్రభుత్వం ప్రత్యేకంగా కమిషన్ వేసి న్యాయ విచారణ జరిపించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.గాలి వినోద్‌కుమార్ సీఎంకు బహిరంగ లేఖను రాశారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అన్యాక్రాంతమైన 20 లక్షల ఎకరాల పేద దళితుల అసైన్డ్ భూములు, వందల ఎకరాల లిడ్ క్యాప్ భూములు, డీసీసీబి పేరుతో దళిత దళారులు మింగేసిన వేల కోట్ల రూపాయలపై న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. గాలి వినోద్ కుమార్ తదితరులు

వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ సమక్షంలో విడుదల చేసిన పార్టీ మ్యానిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అన్యాక్రాంతమైన అసైన్డ్, లీడ్ క్యాప్, పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగుల ధర్నా

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసీ నాయకులు శనివారం చిక్కడపల్లిలోని సిటీసెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగులు, పోటీపరీక్షల అభ్యర్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కయ్య వెంకటేష్, శంకర్‌నాయక్, రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ కూడా పదివేల ఉద్యోగాలు భర్తీ చేయకపోగా గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు 'మేమే ఇచ్చాం' అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మీడియా ముందు కూడా అబద్ధాలు ఆడటం సరికాదన్నారు. నిరుద్యోగుల వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులందరూ కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బాలకోటి విక్రమ్, ఆర్.రవికుమార్, శ్రీనివాస్, నర్సింహ, సంపత్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివాంతక సంగ్రామం గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన శివాంతక సంగ్రామం గ్రంథావిష్కరణ సభ శనివారం రాత్రి త్యాగరాయ గానసభలో ఆచార్య శిప్రముని పీఠం ఆధ్వర్యంలో జరిగింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన సాహితీవేత్త త్రోవగుంట వెంకటసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాటక రచనలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్ మాట్లాడుతూ గురుపూర్ణిమ విశిష్టతను వివరించారు. సమాజానికి పౌరాణిక నాటక ఆవశ్యకతను వివరించారు. ప్రముఖ గాయకులు, నటుడు ఆక్కిరాజు సుందరరామకృష్ణ మాట్లాడుతూ నేడు ఆవిష్కృతమైన అద్భుతమైన ఈ నాటకరచన నేటి కళాకారులకు ఒక విలక్షణమైన ప్రదర్శన చేయడానికి అనువుగా ఉంటుందన్నారు. సభకుముందు సంగీత గురువు లక్ష్మీకామేశ్వరి శిష్యులు అన్విత, జోషినిగానవి లలితగీతాలు, దేశభక్తి గీతాలు మధురంగా ఆలపించి ప్రేక్షకులను ఎంతో రంజింపచేశారు.



రంగానగర్‌లో తాగునీటి లీకేజీని అరికట్టాలి

బోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో గత కొన్ని రోజులుగా మంచినీటి పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా రోడ్డుపై పోతున్నాయని వెంటనే పైప్‌లైన్‌కు మర్మతుచేసి సమస్యను పరిష్కరించాలని స్థానికుడు వై.బాబురావు జలమండలి అధికారులను డిమాండ్ చేశారు.

- ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి

ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం చూడాలని..

ఖైరతాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణపతి నిమజ్జన శోభయాత్రతో పాటు ఎన్టీఆర్ మార్గంలో నిమజ్జనాన్ని చూసేందుకు వందలాది మంది భక్తులు, ఉత్సవ సమితి సభ్యులు తరలివచ్చారు. పోలీసులు నిమజ్జన ప్రాంగణం సమీపానికి కూడా ఎవ్వరిని అనుమతించలేదు. దీంతో చాలా మంది భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు. దూరం నుంచైనా నిమజ్జనాన్ని చూడాలనే తాపత్రయంతో ముందుకు వచ్చేందుకు ప్రయత్నించడంతో పోలీసులకు, సందర్శకులకు మధ్య వాగ్వివాదాలు, తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఒక దశలో పోలీసులు సహనం. కోల్పోయి లాఠీలకు పని చెప్పారు. చివరకు గణపతిని నిమజ్జనం చేస్తున్న సమయంలో భక్తులు జయజయ ధ్వనాలు చేస్తూ భక్తి సాగరంలో మునిగిపోయారు.



జనసంద్రమైన ఖైరతాబాద్ గణేశుని శోభాయాత్ర

భక్తులకు అన్నప్రసాద వితరణ

అడ్డగుట్ట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వినాయక పండుగను భక్తులు ఘనంగా జరుపుకోవాలని వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత భక్తుల్ని కోరారు. శనివారం వినాయక నిమజ్జనం సందర్భంగా సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులో వాసవీ క్లబ్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో 27 ఏళ్లుగా భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈసారి వెయ్యి కిలోల రకరకాల అన్న ప్రసాదం పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సుదన్వ, మాశెట్టి ఉపేందర్, వెంకటేశ్, ఉమా మహేశ్వర్, మనోహర్ గుప్తలతో పాటు ముఖ్య సభ్యులు , ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

అడుగడునా పోలీసుల నిఘా

వినాయక నిమజ్జనం సందర్భంగా నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ ఆధ్వర్యంలో నార్త్ జోన్ పోలీసులు అడుగడునా పోలీస్ పహారా కాశారు. ప్రధాన కూడళ్ల వద్ద నిమజ్జనానికి వెళుతున్న వినాయకుల వద్ద భద్రత కల్పించారు. ఆర్‌పీరోడ్డు, ఎంసీ రోడ్డు నుంచి ట్యాంక్ బండ్ వరకు దారిపొడుగునా బందోబస్తు ఏర్పాటు చేశారు.



శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వాగత వేదిక వద్ద ప్రసాదాల పంపిణీ

స్వాగత వేదికలతో నిండిపోయిన ఎంజీ రోడ్డు

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ ఎంజీ రోడ్డు, ఎస్‌డి రోడ్డు వద్ద, మంజు టాకీస్ వద్ద శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంఘం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ, రాజు మిత్ర బృందం ఆధ్వర్యంలో ముగ్ధ షోరూం వద్ద స్వాగత వేదిక, వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో మినార్వ వద్ద ప్రసాదాలు పంపిణీ జోరు అందుకుంది. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదిక ప్రసాదాలు పంపిణీ, జెమ్స్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సంతోష్ విక్రమ్, వినోద్ నీలేష్, మిత్ర బృందం అరటిపండ్లు పంపిణీ, మాజీ కార్పొరేటర్ కొశికే కిరణ్మయి కిషోర్‌ల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సికింద్రాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ అక్షయ పాత్ర సేవా సమితి, ఆర్యవైశ్య సికింద్రాబాద్ శ్రీ సిద్దివినాయక ఉత్సవ సమితి ది ఫైర్ వర్క్స్ డీలర్స్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు.



ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు అశోక్‌యాదవ్, విజ్జిలాల్ తదితరులు

జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం

బేగంపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని బీజేపీ సీనియర్ నాయకుడు అశోక్‌యాదవ్ అన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం బేగంపేటలో ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ స్లాబ్‌లు తగ్గించడం వలన నిత్యావసర సరుకుల ధరలు తగ్గుతాయని, ఆర్థిక సంస్కరణలకు వెసులుబాటు కల్పించినట్టవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజ్జిలాల్, విజయ్‌కుమార్, మహేశ్‌కుమార్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.